

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
శనివారం | 02 డిసెంబర్ 2023 | www.navatelangana.com

మావోయిస్టుల పథకాన్ని భగ్నం చేసిన పోలీసులు

- కుట్రను భగ్నం చేసి బాంబు నిర్వీర్యం
- ఎన్నికల ప్రశాంతంగా జరగడానికి సహకరించిన అధికారులకు ధన్యవాదాలు
- ఎస్పీ వినీత్.జి



3లో...

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- సత్తుపల్లిలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే
- 10 నుంచి 15వేల మెజార్టీతో గెలుస్తున్నా
- సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



8లో...

అత్యంత భద్రత మధ్య ఈవీఎంలు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్



నవతెలంగాణ-పాల్వంచ

అత్యంత భద్రత మధ్య ఈవీఎంల భద్రపరిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. 30వ తేదీన జిల్లా పరిధిలోని పినపాక, భద్రాచలం, కొత్తగూడెం, అశ్వరావుపేట, ఇల్లందు ఐదు నియొకవర్గాల్లోని 1098 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహించామని చెప్పారు. ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో రిసిప్షన్ కేంద్రాల్లో పోలింగ్ మెటీరియల్ స్వీకరించామని చెప్పారు. పాల్వంచ మండలం, అనుబోస్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో మూడంచల భద్రత మధ్య భద్రపరిచినట్లు చెప్పారు. ఈ నెల మూడో తేదీన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియకు ప్రతి నియోజకవర్గానికి 14 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పర్యవేక్షణకు 18 టీములు ఏర్పాటు చేశామని, ప్రతి టేబుల్‌కు ఒక సూక్ష్మ పరిశీలకులు, కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఓట్లు లెక్కింపు పరిశీలకులు కమల్ కిషోర్, హరి కిషోర్, గణేష్, భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్, అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, రాంబాబు, కార్తిక్, శిరీష, మంగిలాల్, ఆర్ అండ్ బిఈఈ భీంలా తదితరులు పాల్గొన్నారు.

నో డౌట్... మేమే గెలుస్తున్నాం

- తల్లాడ నుంచి వేంసూరు వరకు అంతా మాకే అనుకూలం
- మా అంతర్గత సర్వేల్లోనూ ఇదే
- సహకరించిన అందరికి ధన్యవాదాలు
- బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య



నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లిలో బీఆర్ఎస్ విజయం కేతనం ఎగుర వేయడం ఖాయమని, ఇందులో ఎలాంటి డౌట్ లేదని, మేమే గెలవబోతున్నామని బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య స్పష్టం చేశారు. మసీదు రోడ్డులోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద సండ్ర శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. తల్లాడ నుంచి మొదలుకొని వేంసూరు వరకు అంతా మాకే అనుకూలంగా ఉందన్నారు. మా అంతర్గత యంత్రాంగం నిర్వహించిన రెండు సర్వేల్లోనూ బీఆర్ఎస్ పక్షాన్నే ప్రజలున్నారనేది స్పష్టమైందన్నారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ శాతం 89% వచ్చిందని, ఈసారి 87.43% వచ్చిందని సండ్ర తెలిపారు. 5గంటల తరువాత 31వేల ఓట్లు పోలయ్యాయన్నారు. రాత్రి 11గంటల వరకు పోలింగ్ జరిగిన క్రమంలో ఎగ్జిట్ పోల్ సర్వేలకు ఎన్నికల కమిషన్ అనుమతి ఎందుకిచ్చిందోనని సండ్ర అన్నారు. ఓటరు నాడిని ఏ సర్వే సంస్థకు కూడా పసిగట్టలేదన్నారు. కొందరు గ్లోబల్ ప్రచారాన్ని నమ్ముకున్నారని, పోలింగ్

మిగతా 3లో...

నవతెలంగాణ
ఖమ్మం
02
శనివారం | డిసెంబర్ 02 2023 | www.navatelangana.com

మధిరలో 87.83 శాతం పోలింగ్



నవతెలంగాణ-బోనకల్

మధిర నియోజకవర్గంలోనే మొత్తం 2,21,326 ఓటర్లు ఉన్నారు. ఇందులో గురువారం జరిగిన పోలింగ్‌లో 1,94,386 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 87.8 శాతం నమోదయింది. నియోజకవర్గ వ్యాప్తంగా పురుషులు 1,07,111 ఉండగా 95,406 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్త్రీలు 1,14,206 ఓటర్లు ఉండగా అందులో 98,976 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముదిగొండ మండలంలో పురుషులు 23,197 మంది ఉండగా 21,005 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్త్రీలు 24,958 మంది ఉండగా 21,674 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 48,157 మంది ఓటర్లకుగాను 42,620 మంది తమ ఓటు హక్కును వినియోగి ంచుకున్నారు. ఈ మండలంలో 88 శాతం పోలింగ్ నమోదయింది. చింతకాని మండలంలో పురుషులు 19,690 మంది ఉండగా అందులో 18,266 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్త్రీలు 21367 మంది ఉండగా 19138 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 41,057 మంది ఓటర్లకుగాను 37,44 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మండలంలో 91% పోలింగ్ నమోదయింది. బోనకల్ మండలంలో పురుషులు 17,483 మంది ఉండగా 15,612 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్త్రీలు 18,351 మంది ఉండగా 16,356 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 35,835 మంది గాను 31,968 మంది ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఈ మండలంలో 89 శాతం పోలింగ్ నమోదయింది. మధిర మండలంలో పురుషులు 27,330 మందికి గాను 23,121 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్త్రీలు 29,334 మందికి గాను 24,382 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 56,669 మంది ఓటర్లకుగాను 47,506 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మండలంలో 83 పోలింగ్ నమోదయింది. ఎర్రుపాలెం మండలంలో పురుషుల 19,411 మంది ఉండగా 17,402 మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. స్త్రీలు 20,196 మంది ఉండగా 17,486 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 39,608 మందికిగాను 34,888 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ మండలంలో 88 శాతం పోలింగ్ నమోదయింది. 2018 ఎన్నికలలో మధిర నియోజకవర్గ వ్యాప్తంగా 91.65 శాతం నమోదు కాగా 2023 ఎన్నికలలో 87. 8 మూడు శాతం పోలింగ్ నమోదయింది. గత ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధిర నియోజకవర్గం పోలింగ్ నమోదు శాతంలో రెండవ స్థానంలో ఉంది. గత ఎన్నికల కంటే ఈ ఎన్నికలలో 3.82 శాతం తక్కువగా నమోదయింది. గత ఎన్నికలలో 1,97, 403 ఓటర్లు ఉన్నారు. ఐదు సంవత్సరాల వ్యవధిలో 23,923 మంది ఓటర్లు పెరిగారు. ప్రస్తుతం నియోజకవర్గంలో పెరిగిన ఓటర్లతో కలిపి 2,21,326 ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా చింతకాని మండలంలో అత్యధికంగా 91 శాతం పోలింగ్ నమోదు కాగా మధిర మండలంలో అత్యల్పంగా 83 శాతం మాత్రమే నమోదు అయింది.



చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హనుమంతరావు

నవతెలంగాణ-ఖమ్మం

విద్యార్థులు చదువుకునే దశలో చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలి కానీ చెడు అలవాట్ల బారిన పడవద్దని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మామిడి హనుమంతరావు అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక షెడ్యూలు కులాల వసతి గృహ విద్యార్థులకు న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు న్యాయ సేవాధికార సంస్థ చట్టంతో పాటు ఇతర పలు చట్టాలను వివరించారు. చరవాణి లను అధికంగా వినియోగించటం, మాదకద్రవ్యాలు, అశ్లీల సాహిత్యాలపై దృష్టి కేంద్రీకరించకుండా ఉండాలని అవి చట్ట వ్యతిరేకమని అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఎటువంటి చెడు అలవాట్లకు బానిసలు కామని ప్రతిన పూనాలని పిలుపునిచ్చారు. హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు ఎవరికైనా ఉచిత న్యాయ సహాయం అవసరమైనట్లయితే ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయసహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తొర్రికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు



డీఆర్ఎస్ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని మామిళ్లగూడెంలోని డీఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎయిడ్స్ డే సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తేనె నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ప్రపంచానికి దాపురించిన మహమ్మారి అని దీనికి చికిత్స లేదు అవగాహనతో నిర్మూలించడమే పరిష్కారం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ వి.మోహన్‌రెడ్డి, కళాశాల చైర్ పర్సన్ వి.శోభ, కళాశాల ప్రిన్సిపాల్ టి.నాగేశ్వరరావు, కళాశాల అకడమిక్ డైరెక్టర్ బి.వెంకటకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దోసపాటి కళ్యాణిని పరామర్శించిన మల్లు నందిని

నవతెలంగాణ-మధిర

మధిర శ్రీ వెంకటేశ్వర హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ అధినేత దోసపాటి కళ్యాణి భర్త వెంకటేశ్వరరావు గురువారం అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా శుక్రవారం సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రంగా హనుమంతరావు, పాటిబండ్ల సత్యంబాబు, పారుపల్లి విజయ్, తన్నేరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి నివారణ- మనందరి బాధ్యత

నవతెలంగాణ-మధిర



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మధిర ప్రభుత్వ హాస్పటల్‌లో సూపరిండెంట్ డాక్టర్ రవికుమార్, పీహెచ్సీ దెందుకూరు వైద్యాధికారి డాక్టర్ పృధ్వి నాయక్, పీహెచ్సీ మాటూరుపేట వైద్యాధికారి డాక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక కిండ్లి రూరల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు వి.అనూష సహకారంతో అవగాహన, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పారామెడికల్ సిబ్బంది, ఐసీటీసీ సిబంది తదితరులు పాల్గొన్నారు.

వైరాటౌన్ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మెన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ విద్యాసంస్థల చైర్మెన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ పిఓ లింగారావు, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు, అధ్యాపకులు మజీద్, వేణు, శిరీష, చైతన్య, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



నేటి నుండి పీఎల్‌జీఏ వారోత్సవాలు

- అడవులను హస్త గస్తం చేసుకున్న పోలీసులు
- భయాందోళనలో ఆదివాసి గ్రామాలు



నవతెలంగాణ-చర్ల

నేటి నుండి మావోయిస్టు పార్టీ 23వ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ(పీఎల్‌జీఏ) వారోత్సవాలు గ్రామ గ్రామాన విస్తృతంగా నిర్వహించాలని చర్ల శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ శుక్రవారం పాత్రికేయులకు ప్రకటన ద్వారా తెలపడం జరిగింది. ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లాల డివిజన్ కార్యదర్శి ఆజాద్ పత్రిక ప్రకటనల ద్వారా ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పీఎల్‌జీఏ) వాడ వాడలా విప్లవ ఉత్సాహంతో ఘనంగా నిర్వహించాలని, జల్ జంగిల్ జమీన్ నినాదం, గెరిల్లా యుద్ధాన్ని విస్తరించండి, మార్క్సిజం, లేనిజం, మావోయిజం వర్ధిల్లాలని, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వర్ధిల్లాలని పెద్ద ఎత్తున దండకారణ్యంలో ఒకపక్క ప్రచారం జరుగుతుంది. దానికి దీటుగా పోలీస్ భద్రత వ్యవస్థను కట్టుదిట్టం చేస్తూ వారోత్సవాలను తిప్పి కొట్టాలనే విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.



అడవులను హస్తగస్తం చేసుకున్న పోలీసులు

నేటి నుండి ఎనిమిదో తారీకు వరకు మావోయిస్టు పార్టీ నిర్వహించే పీఎల్‌జీఏ వారోత్సవాల నేపథ్యంలో పోలీస్ భద్రత బలగాలు దండకారణ్యాలను హస్త గస్తం చేసుకొని ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం 23వ వారోత్సవాలను జరగకుండా చూడాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. దాంట్లో భాగంగానే బాంబు స్క్వాడ్లను పెంచి దండకారణ్యాన్ని అనువణువు జల్లెడ పడుతున్నారు. విస్తృతంగా వాహనాలు తనకి నిర్వహిస్తూ మండల కేంద్రాల్లో వచ్చిన పోయే వారిపై సిసి ఫుటేజ్ ద్వారా ప్రత్యేక నిగా ఉంచి డేగ కన్నుతో సూక్ష్మంగా వ రి శీ లి న ్త న్నా ర ం. పోలీసులు భద్రత ప్రతిష్ట చేస్తూ అరణ్య ప్రాంతాలు అణువణువు గాలిస్తూ అనుమానం వచ్చిన వారిపై ప్రత్యేక చర్యలు చేపడుతూ, మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తూ ,అరణ్య గ్రామాలను కంటికి రెప్పలా కాపాడుతూ, యువతను చెడు మార్గాలకు దూరంగా ఉండే విధంగా పోలీసులు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. అరణ్య గ్రామ ప్రజలకు అండదండగా ఉంటామంటూ పలుమార్లు పోలీసులు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు.

భయాందోళనలో ఆదివాసీ గ్రామాలు

చెదురు మొదురు సంఘటనలు ఇటీవల పూసుగుప్ప సమీపంలో ధాన్యం లోడింగ్‌కి వెళ్ళిన లారీని మావోయిస్టులు తగలబెట్టడం, చిన్న మిస్ లేరు ఎన్న కొత్తూరు నడుమ సుమారు 40 కేజీల మందు పాత్రను ఎలక్షన్లు సవ్యంగా జరగకుండా ఉండేందుకు మావోయిస్టులు నడిరోడ్డులో పాతి పెట్టడం, దుమ్ముగూడెం మండలంలో 25 మంది వ్యాపారస్తులను తీసుకువెళ్లి హెచ్చరికలు జారీ చేసి వదలడం, సరిహద్దు చత్తీస్‌ఘడ్‌లో అనేక దుశ్చర్యలు మావోయిస్టులు పాల్పడడంతో ఆదివాసి గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. పోలీస్ భద్రత పటిష్టం చేసిన, సీఆర్పీఎఫ్ క్యాంపులు పదుల సంఖ్యలో ఉన్న మావోయిస్టుల ప్రాబల్యం ఏజెన్సీ ప్రాంతంలో నామమాత్రంగా తగ్గిందని దీనికి ప్రధాన కారణం మావోయిస్టుల కొరియర్లు అధికంగా ఉండటమే అని పలువురు చర్చించుకుంటున్నారు. అయితే పోలీసులు మాత్రం పట్టు వీడని విక్రమార్కుల్లా మావోయిస్టులను అంతమొందించడానికి నూతన విధానాలు అవలంబిస్తూ ఎన్నో ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

నో డౌట్... మేమే గెలుస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి..)

అయ్యాక కూడా వారు దాన్నే నమ్ముకున్నారన్నారు. కొందరు నేను ఓడిపోవాలని కోరుకుని ఉండొచ్చేమో గాని నేను గెలిస్తే సత్తుపల్లి ప్రజలు ఆనందపడతారని సండ్ర అన్నారు. ఎవరెన్ని విధాలుగా కుట్రలు, కుతాంత్రాలు పన్నినా నా గెలుపును

ప్రభావితం చేయలేరని సండ్ర స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన అధికారులకు, పోలీసులకు, మీడియా మిత్రులకు సండ్ర ధన్యవాదాలు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటింగ్‌లో పాల్గొన్న ప్రజలకు ఈ సందర్భంగా సండ్ర కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ ఛైర్మెన్ వనమా శ్రీనివాసుదేవరావు. డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు కూసంపూడి రామారావు, కట్టా అజయ్‌కుమార్, చెక్కిలాల మోహనరావు, నాయకులు శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, ఎస్కే రఫీ, మల్లూరు అంకమరాజు, లక్కినేని వినీల్, పాలెపు రామారావు, లక్కినేని రఘు, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, అద్దంకి అనిల్‌కుమార్, దేవరపల్లి ప్రవీణ్, గుండ్ర రఘు, నడ్డి ఆనందరావు, గఫార్, మాధురి మధు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం

- ఎగ్జిట్ పోల్స్‌లోనూ సత్తా చాటిన గులాబీ పార్టీ
- కారు గుర్తుపై ఓటేసిన ఓటర్లకు ధన్యవాదములు
- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా

నవతెలంగాణ-మణుగూరు



పినపాక అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని కొనియాడారు. పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ఇక్కడి మెజారిటీ ఓటర్లంతా కారు గుర్తుపై ఓటేశారని అన్నారు. కారు గుర్తుకు ఓటేసిన ఓటర్ మహాశయులకు ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తాజాగా, విడుదలైన ఎగ్జిట్ పోల్స్ అన్నీ బీఆర్ఎస్ కే అనుకూలంగా ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలుపునకు, బీఆర్ఎస్‌కు మళ్లీ పట్టం కట్టేందుకు బంగారు బాటలు వేయనున్నయని అన్నారు. పినపాక నియోజకవర్గంలో సబ్బండ వర్ణాల సంక్షేమంతో పాటుగా అన్ని వర్గాల అభ్యున్నతి కోసం మెజారిటీ ఓటర్లంతా మొగ్గు చూపారని అన్నారు. మార్పు రావాలి.. కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో అసెంబ్లీ ఎన్నికల్లోకి అడుగుపెట్టిన కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలు విశ్వసించ లేదన్నారు. పినపాక నియోజకవర్గంలోని గడపగడపకూ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను పైనే నియోజకవర్గ ప్రజలంతా విశ్వసించి ఓటు నమోదు చేశారని అన్నారు. గత మూడు నెలల నుంచి నా గెలుపు కోసం అవిశ్రాంతంగా శ్రమించిన బీఆర్ఎస్ నేతలకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్స్‌కు ధన్యవాదములు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీని ఆదరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు : మెచ్చా

నవతెలంగాణ-దమ్మపేట



గత నెల రోజులుగా బీఆర్ఎస్ పార్టీ అశ్వరావుపేట నియోజకవర్గంలో గెలుపును కాంక్షిస్తూ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసిన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు.

నూతన టౌన్ షిప్‌లో ఆధునిక క్రీడ కళా ప్రాంగణాలు

మణుగూరు : భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో భాగంగా నూతనంగా నిర్వహించబడుతున్న టౌన్ షిప్‌లో ఆధునిక అంగులతో నూతన క్రీడా కళా ప్రాంగణాలు నిర్మించబడతాయని బిటిపిఎస్ సిఈ బిచ్చన్న తెలిపారు. శుక్రవారం గత మూడు రోజులుగా శ్రీశైలం ఎడమ గట్టు టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్ ఉమెన్ గేమ్స్ కల్చరల్ ఈవెంట్‌లలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నుండి పాల్గొన్న క్రీడాకారులు ప్రతిభ చాటారన్నారు. జానపద గీతాలతో ప్రథమ స్థానాన్ని, విచిత్ర వేషధారణలో ప్రథమ స్థానం ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్ట్, కన్సోలేషన్ బహుమతులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో సిఈ బిచ్చన్న సత్కరించి అభినందించారు. నూతనంగా నిర్మిస్తున్న టౌన్ షిప్ అన్ని రంగులతో క్రీడా కళా ప్రాంగణాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరీ కల్తీ నరసింహారావు, డీఈ బిమ్మ సత్యనారాయణ మూర్తి, క్రీడాకారులు ఎస్.హుస్సేన్, వి.శ్రీనివాసరావు, ఎస్.అబ్బాస్, కే.ధనలక్ష్మి, ఎస్.రమాదేవి, కె.సీతారత్నం, ఉద్యోగులు పాల్గొన్నారు.

గూడెంలో ఓట్లు బదలాయింపు పై అభ్యర్థుల్లో టెన్షన్

- గెలుపు పై ఎవరి ధీమా వారిదే

నవతెలంగాణ-పాల్వంచ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏకైక జనరల్ సీట్ అయినా కొత్తగూడెం నియోజకవర్గంలో గెలుపుపై ఎవరి ధీమా అని వ్యక్తం చేస్తున్నారు. విజయమే లక్ష్యంగా అభ్యర్థులు కోట్ల రూపాయల కుమ్మరించిన ఓటర్ల దేవుళ్ళు అనుకున్న స్థాయిలో ప్రసన్నం చేయకపోవడంతో అభ్యర్థుల్లో హై టెన్షన్ నెలకొంది. దీనికి తోడు ఓట్ల బదలాయింపులు ఎవరి కొంప ముంచనున్నాయో అని ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా అధికార పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావు, కాంగ్రెస్ మిత్రపక్ష అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంది. అధికార పార్టీ అభ్యర్థి అభివృద్ధి పదం పేరుతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేపట్టారు. ప్రతిపక్ష అభ్యర్థులు అధికార పార్టీ వైఫల్యాలను ప్రచారం చేస్తూ అధికారంలోకి వస్తే అభివృద్ధి పథకాలపై ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు. దీంతోపాటు ఓటుకు నోటు అంటూ అన్ని పార్టీల అభ్యర్థులు ఓటర్లకు విచ్చలవిడిగా నగదు పంపిణీ చేపట్టారు. అయినప్పటికీ ఏ అభ్యర్థికి కూడా గెలుపు పై స్పష్టత కనిపించడం లేదు. అందుకు ప్రధాన కారణం ఓట్లు బదులాయింపే కారణమని తెలుస్తుంది. కాంగ్రెస్ ఓట్లు సింహం గుర్తుకు బిఆర్ఎస్ ఓట్లు కంకి కొడవలికి బదిలీ అయినట్లు సమాచారం. దీంతో అభ్యర్థుల్లో విషయంపై ఆందోళన నెలకొంది. యువ ఓటర్లు మాత్రం అభివృద్ధి మంత్రానికే సమర్థించినట్లు తెలుస్తోంది. అధికార పార్టీ అభ్యర్థి వ్యతిరేక ఓట్లు కంకి కొడవలికి సింహానికి చేరడంతో వారి గెలుపుపై సందిగ్గం నెలకొంది. సింహం గుర్తు అభ్యర్థి అయిన జలగం వెంకట్రావు అతిథి నాయకుడిగా ప్రచారం కావడం ప్రజలకు అందుబాటులో ఉండడమే కొంత నిరుత్సాహం నెలకొని ఉంది. దీంతోపాటు ఓటుకు నోటు పంచడంలో అతను విఫలమైనట్లు ప్రచారం. దీంతో అతనికి ఓట్లు ఆశించిన రీతిలో పోల్ కాలేదని తెలుస్తుంది. ఉమ్మడి అభ్యర్థి అయిన కూనంనేని సాంబశివరావుకు ఈ అంశాలన్నీ కలిసి వచ్చినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఒకవైపు కాంగ్రెస్ ఓటు బ్యాంక్ మరోవైపు సామాజిక వర్గపు ఓట్లు వామపక్షాల బలం టిడిపి ఓట్లు డబ్బుల పంపిణీ ఆయన ఫలితం పై ఆశాజనకంగా కనిపిస్తుంది. 2009 ఎన్నికల్లో నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొనడంతో సాంబశివులకు విజయం వరించింది. అదే పరిస్థితి ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకొన్నట్లు తెలుస్తోంది.

మావోయిస్టుల పథకాన్ని భగ్నం చేసిన పోలీసులు

- కుట్రను భగ్నం చేసి బాంబు నిర్వీర్యం
- ఎన్నికల ప్రశాంతంగా జరగడానికి సహకరించిన అధికారులకు ధన్యవాదాలు
- ఎస్పీ వినీత్.జి

నవతెలంగాణ-చర్ల




చర్ల మండలంలో ఎన్నికల విధులకు హాజరైన భద్రత బలగాలపై దాడి చేయడానికి మావోయిస్టులు పెద్దమీడిసీలేరు అటవీ ప్రాంత రహదారిలో సుమారుగా 40 కేజిల పేలుడు పదార్థాన్ని (ల్యాండ్ మైన్) అమర్చారు. మావోయిస్టుల పన్నిన కుట్రను పసిగట్టిన పోలీసులు బాంబు స్క్వాడ్ ద్వారా ల్యాండ్ మైన్‌ను గుర్తించి శుక్రవారం ఉదయం నిర్వీర్యం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఒక ప్రకటను విడుదల చేశారు. నిషేధిత మావోయిస్టు పార్టీ ఉనికిని చాటుకోవడానికి ఎన్ని అడ్డంకులు సృష్టించాలని చూసినా వాటిని పోలీసులు ధైర్యంగా ఎదుర్కోవడం జరిగిందన్నారు. ఎన్నికల విధులకు హాజరయ్యి తిరిగి వెళ్లే క్రమంలో భద్రతా బలగాలపై దాడికి యత్నించిన మావోయిస్టుల కుట్రను భగ్నం చేయడమైందని తెలిపారు. చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో నివసించే ప్రజలను మావోయిస్టులు బెదిరించి భయభ్రాంతులకు గురి చేసిన గాని ప్రభుత్వం, పోలీసులపై నమ్మకంతో ఓటింగ్‌నకు హాజరై 90 శాతం పోలింగ్ జరిగేలా సహకరించిన ఏజెన్సీ ప్రజలకు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించిన సిఆర్పిఎఫ్ బలగాలకు కృతజ్ఞతలు తెలియజేసారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారాన్ని అందిస్తూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన అవసరం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

నవతెలంగాణ-కొత్తగూడెం



ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగ శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, చుంచుపల్లి మండలంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి పాల్గొని మాట్లాడారు. ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పాటించాలని తెలిపారు. యుక్త వయసు వారు సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ మహమ్మారి బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఎయిడ్స్ సోకిన వారిని చులకనగ చూడవద్దని, వారి పట్ల వివక్ష చూపరాదని సూచించారు. కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ చర్మ వ్యాధుల డాక్టర్ మోహన కృష్ణ రెడ్డి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యలకు బానిస కావద్దని సూచించారు. ఈ వ్యాధి పట్ల విద్యార్థులకు కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఎంతైన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, జనరల్ సెక్రెటరీ ఆర్. రామారావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, న్యాయవాదులు లక్కినేని సత్యనారాయణ, మెండు రాజమల్లు, శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపల్ జె.రమేష్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

బూర్గంపాడు బూర్గంపాడు మండలం సారపాక పట్టణంలోని మస్జిదే దావత్ మసీద్‌లో జమాతే ఇస్లామిక్ హిందూ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం మహిళలకు దుప్పట్లును శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు జమాతే ఇస్లా మిక్ హింద్ పట్టణ అధ్యక్షులు ఇషాక్ మాట్లాడుతూ ఇస్లాం ఐదు మూలస్తంభాలలో నాలగవది జకాత్ జకాత్ అనగా "శుద్ధి", తన ఆదాయాన్ని శుద్ధి చేసుకోవడం, అనగా, తన ఆదాయంలో కొంత భాగాన్ని అవసరమున్నవారికి పంచి లేదా సహాయం చేసి తన సంపదను ధార్మికంచేసుకోవడ మని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామిక్ హిందూ సారపాక పట్టణ కమిటీ సభ్యులు జహీర్ భాష, సైదుద్దీన్, ఇబ్రాహీం, హఫీజ్, పాల్గొన్నారు.

నేడు తీవ్ర వాయుగుండం

నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వాతావరణ సూచనలు శుక్రవారం తెలిపారు. ఆగ్నేయ, పరిసర నైరుతి బంగాళా ఖాతలో కేంద్రీకృతమైవున్న వాయుగుండం క్రమేపీ బలపడి డిసెంబరు 2వ తేదీన తీవ్ర వాయుగుండంగా మారి 3వ తేదికల్లా నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో తుఫాన్‌గా ఏర్పడి తర్వాత వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ ఆంధ్ర ప్రదేశ్, ఉత్తర తమిళనాడు తీర ప్రాంతంలో చెన్నై, మచిలీపట్నం మధ్య 4వ తేదీ సాయంత్రానికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. కింది స్థాయిలోని గాలులు ఆగ్నేయ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నట్లు తెలిపారు. రాగల రెండు రోజులు జిల్లాలో పొడి వాతవరణం ఏర్పడే అవకాశం ఉంది. సోమవారం నుండి జిల్లాలో తెలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని, సోమవారం నుండి జిల్లాలో వర్ష సూచన ఉన్నందున రైతులు వరికోత విషయంలో, కోత అయిన ధాన్యపు రాసి తడవకుండా జాగ్రత్త వహించాలని జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ వాతావరణ విభాగం వారు తెలియజేస్తున్నారు.


జిల్లాలో ఐదుకు ఐదు గెలుచుకుంటాం

నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజక వర్గాల్లో ఐదుకు ఐదు గెలుచుకుంటామని సీపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె. సాబీర్ పాషా స్పష్టం చేశారు. శుక్రవారం శేషగిరి భవన్‌లో పాత్రికేయల సమావేశంలో జిల్లా కార్యదర్శి సాబీర్ పాష మాట్లాడుతూ 30వ తేదీన జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిపిఐ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేశారన్నారు. జిల్లాలోని భద్రాచలం, అశ్వరావుపేట, ఇల్లందు, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు సిపిఐ పార్టీ శ్రేణులు కృషి చేశారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయమని ఆయన చెప్పారు. 30వ తేదీన జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ సిపిఎం, టీజేఎస్, టిడిపి ప్రజాపంథాలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కంకి కోడవలి గుర్తుపై ఓటు వేసి సహకరించిన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు సాబీర్ పాష కృతజ్ఞతలు తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-మణుగూరు



దానధర్మ ట్రస్టు చైర్‌పర్సన్ గంటా రాదా ఆధ్వర్యంలో అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేశారు. శుక్రవారం అశ్వాపురం మండలం మిట్టగూడం గ్రామం ఫిసికల్ తండలో బాధావత రుక్మిణి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆమెకి నలుగురు చిన్న పిల్లలు ఉన్నారు. అంత్యక్రియలు చేయలేని స్థితిలో ఉన్నారు అని ధర్మ ట్రస్ట్ చైర్మెన్ రాధా విషయం తెలుసుకొని వారి ఇంటి వద్దకు వెళ్లి వారికి అంత్యక్రియల కోసము రూ.3000 సహాయం చేశారు.



స్వరపేటికలో కుచ్చుకుపోయిన స్ప్రింగ్ తొలగింపు

- బాలుడు ప్రాణాలు కాపాడిన డాక్టర్ సునీల్‌కుమార్

నవతెలంగాణ-ఖమ్మంకార్పొరేషన్

ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణానికి చెందిన 9 సంవత్సరాల ప్రేమ్‌కుమార్ కు తండి మృతిచెందాడు. తల్లి నాగమ్మ డైలీ కూలీ. ఈ బాలుడు బొమ్మ తుపాకీ నందు గల పెద్ద స్ప్రింగ్‌ను నోట్లో పెట్టుకొని ఆడుకుంటూ మింగేశాడు. అది స్వరపేటికలోకి వెళ్లి కుచ్చుకొని బాలుడికి శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారి మాటరాకుండా పడిపోయాడు. దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్లగా ఈ స్ప్రింగ్‌ను తొలగించడం చాలా కష్టతరం. తీసే క్రమంలో శ్వాస ఆగిపోవచ్చు లేదా ఊపిరితిత్తులలోకి జారిపోవడం వలన ప్రాణాలు పోవచ్చని తెలిపారు. కుటుంబ సభ్యులు వెంటనే ఖమ్మంనగరంలోని మయూరిసెంటర్ నందు గల సాయిరాం గ్యాస్ట్రో అండ్ లివర్ ఆసుపత్రి డాక్టర్ జంగాల సునీల్‌కుమార్ వద్దకు బాలుడిని తీసుకొని వచ్చారు. ఎంతో శ్రమకు ఓర్చి ఆసుపత్రి నందు అత్యాధునిక పీడియాట్రిక్ ఎండోస్కోపి పరికరాన్ని ఉపయోగించి బాలుడి స్వరపేటిక మరియు ఊపిరిగొట్టంలో ఇరుక్కుపోయిన బొమ్మ తుపాకీ స్ప్రింగ్‌ను బాలుని ప్రాణానికి ఎలాంటి హాని జరగకుండా తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సునిల్‌కుమార్‌ను బాలుని కుటుంబ సభ్యులు అభినందించారు.

గెలుపు, ఓటములపై సర్వత్ర చర్చ

నవతెలంగాణ-ముదిగొండ

తెలంగాణ రాష్ట్ర 119 శాసనసభ స్థానాలకు నవంబర్ 30న జరిగిన ఎన్నికల పోలింగ్‌పై మండలంలో సర్వత్ర చర్చ కొనసాగుతుంది. మధిర నియోజకవర్గ శాసనసభతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఓటములపై ఉత్కంఠ నెలకుంది. పలు సర్వే సంస్థలు మాత్రం కాంగ్రెస్ పార్టీకు అనుకూలంగా అసెంబ్లీ ఫలితాలు ఉన్నాయని చూపిస్తున్నాయి. ఎమ్మెల్యేగా విజేతలుగా నిలిచేది ఎవరు, అపజయతులుగా ఏపార్టీ అభ్యర్థులు ఉంటారోని, రచ్చబండ, పార్టీ కార్యాలయాలు, ప్రధాని కూడలి వద్ద పలువురు జోరుగా చర్చించుకుంటున్నారు. అవసరమైతే బెట్టింగు కాస్తూ పల్లెల్లో పందెలు కడుతున్నారు. మధిర నియోజకవర్గంలో సిపిఐ(ఎం),కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు పాలడుగు భాస్కర్, మల్లు భట్టి విక్రమార్క, లింగాల కమల్ రాజు ఎన్నికల పోటీలో నిలిచారు. వీరిలో ఎమ్మెల్యే పదవి ఎవరిని వరించిందని మండల ప్రజలు ఎవరికి వారే సమాలోచనలు చేస్తూ ఎన్నికల ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు మండలంలో క్రాస్ ఓటింగ్ భయం పట్టుకుంది. స్థానిక ఎమ్మెల్యేపై ప్రజా వ్యతిరేకత, అధికార బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత, ఆ అభ్యర్థికు కలిసొచ్చే అవకాశాలు తక్కువగా ఉండటంతో ప్రత్యామ్నాయ పార్టీ అయిన సిపిఐ(ఎం) అభ్యర్థికు ఆయా పార్టీల కార్యకర్తలు, సానుభూతిపరులు క్రాస్ ఓటింగ్ జరిగిందేమోని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి గుబులు రేపుతుంది.ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడనున్నాయి.అప్పటి వరకు వేచి చూద్దాం.

పాలేరులో 89.21 శాతం పోలింగ్ నమోదు

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

పాలేరు నియోజకవర్గంలో మొత్తం 89.21 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 9 గంటలకు 12.54 శాతం, ఉదయం 11 గంటలకు 23.64 శాతం, మధ్యాహ్నం 1 గంటలకు 44.98 శాతం, మధ్యాహ్నం 3 గంటలకు 66.17 శాతం నమోదు కాగా, సాయంత్రం 5 గంటలకు 73.13 శాతం పోలింగ్ నమోదు అయింది. సాయంత్రం 5 గంటల తరువాత పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్లు అందరూ ఓటు హక్కు వినియోగించుకునేంత వరకు అధికారులు అవకాశం కల్పించారు. పాలేరు నియోజకవర్గంలో మొత్తం 89.21 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఆర్ఓ రాజేశ్వరీ తెలిపారు.

సండ్ర గెలుపు కోసం కృషి చేసిన వారికి కృతజ్ఞతలు

నవతెలంగాణ-కల్లూరు

సత్తుపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పాలెపు రామారావు, జడ్పీటిసి కట్టా అజయ్ కుమార్, ఎంపీపీ బీరవల్లి రఘు, రైతు సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు శుక్రవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. గత మూడు నెలలుగా అసెంబ్లీ ఎన్నికల సంబంధించిన ప్రచారాల్లో విస్తృతంగా పాల్గొని కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ - బోనకల్

33 కెవి బోనకల్ ఫీడర్ లైన్ మరమ్మత్తుల నిర్వహణ కారణంగా శనివారం బోనకల్, జానకీపురం, మోటమర్రి సబ్‌స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ దొండేటి ఉమమహేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని కోరారు.

ఉమ్మడి ఖమ్మంలో 82% పోలింగ్

- పాలేరులో అత్యధికంగా 90.91 శాతం పోలింగ్
- అతి తక్కువగా కొత్తగూడెం 76.42% ఓటింగ్
- 2018తో పోల్చితే ఈసారి తగ్గిన 9.3% పోలింగ్
- రేపు కౌంటింగ్... ఖమ్మం, కొత్తగూడెంలో ఒకేచోట లెక్కింపు



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 82% పోలింగ్ నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 80.20 శాతం పోలింగ్ నమోదు కాగా ఖమ్మం జిల్లాలో 83.83% ఓటింగ్ నమోదు అయింది. గురువారం రాత్రి పొద్దుపోయే వరకు పోలింగ్ కొనసాగడంతో ఖచ్చితమైన ఓటింగ్ పై స్పష్టత రాలేదు. ఇరు జిల్లాల కలెక్టర్లు నియోజకవర్గాల వారీగా పోలింగ్ వివరాలను శుక్రవారం వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 9, 66,439 మంది ఓటర్లు ఉండగా 7,75,113 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 80.68% పురుషులు, 79.75% మహిళలు ఓట్లు వేశారు. ఖమ్మం జిల్లాలో 12,16, 796 మంది ఓటర్లు ఉండగా 10,20,087 మంది ఓట్లు వేశారు. వీరిలో పురుషులు 84.18%, స్త్రీలు 83.51% మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. 2018 సంవత్సరం నాటి ఎన్నికలతో పోల్చితే ఈసారి 9.3% పోలింగ్ తగ్గింది. నాడు ఉమ్మడి జిల్లాలో 91.6% ఓటింగ్ నమోదైతే ఇప్పుడు 82.3% మాత్రమే నమోదైంది.

నియోజకవర్గాల వారీగా ఓటింగ్..

ఖమ్మం జిల్లాలోని ఖమ్మం నియోజకవర్గంలో 3,22,996 మంది ఓటర్లు ఉండగా 2,30,724 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 71.43% పోలింగ్ నమోదయింది. పాలేరులో 2,36,287 మంది ఓటర్లకు గాను 2,14,810 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 90.91 శాతం పోలింగ్ నియోజకవర్గంలో నమోదయింది. మధిరలో 2,21,326 మందికి గాను 1,94,615 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు 87.93% పోలింగ్ నమోదయింది. వైరా నియోజకవర్గంలో 1,93,069 మంది ఓటర్లు ఉండగా 1,67,389 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.70% పోలింగ్ నమోదయింది. సత్తుపల్లి నియోజకవర్గంలో 2,43,118 మంది ఓటర్లు ఉండగా వీరిలో 212,549 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.43% మంది ఓటు వేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక నియోజకవర్గంలో 1,98,402 మంది ఓటర్లు ఉండగా 1,58,978 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు 80.13% పోలింగ్ నమోదయింది. ఇల్లందులో 219,569 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1,76,848 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.54% పోలింగ్ నమోదయింది. కొత్తగూడెం నియోజకవర్గం లో 2,43,846 మంది ఓటర్లు ఉండగా 1,86,347 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు 76.42% పోలింగ్ నమోదయింది. అశ్వరావుపేట నియోజకవర్గంలో 1,55,961 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1,35,501 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 86.8% పోలింగ్ నమోదయింది. భద్రాచలం నియోజకవర్గం లో 1,48,61 మంది ఓటర్లు ఉండగా 1,17,447 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79 శాతం పోలింగ్ నమోదయింది.

లెక్కింపునకు ఏర్పాట్లు..

ఖమ్మం జిల్లాలోని ఐదు శాసనసభ నియోజక వర్గాల పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ గురువారం ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, పారదర్శకంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఖమ్మంరూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేయనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలలోని స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి, ఈవీఎం ల భద్రత, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఆయా నియోజకవర్గాల నుండి ఓట్ల లెక్కింపు నకు ఈవీఎంలు తరలించగా, జాగ్రత్తగా వాటిని సరిచూసుకుని స్ట్రాంగ్ రూంలలోకి ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా క్రమపద్ధతిలో అమర్చామన్నారు. శుక్రవారం అభ్యర్థుల ఏజెంట్లు, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్ వేసినట్లు చెప్పారు. ఎలాంటి గందరగోళం, లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామన్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలించేందుకు వీలుగా సీసీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి సోమవారం ఉదయం 6.00 గంటల వరకు 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి ఇతరులెవరూ వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా ఎన్నికల అధికారి, సీపీ లు అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒక్కో నియోజకవర్గానికి సంబంధించి 14 లెక్కింపు టేబుళ్ల ఏర్పాటు చేయనున్నట్లు, ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ లు టీమ్ గా ఉంటారని, అదనంగా 20 శాతం సిబ్బందిని స్టాండ్ బై గా సిద్ధంగా ఉంచుతామని అన్నారు. ఒక్కో నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు ఒక టీమ్ తో పాటు, ఏఆర్ఓ లు, సర్వీస్ ఓట్ల లెక్కింపుకు ఒక టీమ్ తో పాటు ఒక ఏఆర్ఓ, రిటర్నింగ్ అధికారి వద్ద ఒక టీమ్ ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ ఉదయం 8.00 గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లను నిశితంగా పరిశీలన చేశారు. పర్యవేక్షించిన వారిలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, రిటర్నింగ్ అధికారులు, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు డిసిపి ప్రసాదరావు, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఆర్అండ్‌బి ఈఈ శ్యామప్రసాద్, ఎసిపిలు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.





ఈవీఎంలో అభ్యర్థుల భవితవ్యం

- రేపే ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం
- భారీ బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్
- మూడంచెల భద్రత నడుమ భద్రపరిచిన అధికారులు
- ఉదయం ఎనిమిది గంటల నుండి కౌంటింగ్ ప్రారంభం
- ఏర్పాటును పరిశీలించిన ఎన్నికల అధికారి, ఎస్పీ





నవతెలంగాణ-పాల్వంచ

భద్రాద్రి కొత్తగూడెం ఐదు నియోజకవర్గాల శాసనసభ ఎన్నికలు పోలింగ్ గురువారం ముగిశాయి. రాజకీయ నేతల భవిష్యత్తును దేవుళ్ళులో ఈవీఎంలో భద్రపరిచారు. ఆదివారం తెరిచి లెక్కించేందుకు అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని అను బోస్ ఇంజనీరింగ్ కళాశాల కళాశాలలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాల ఈవీఎంలను భారీ బందోబస్తు నడుమ ఉంచారు. వాటికి మూడించల కల్పించారు. కలెక్టర్ ప్రియాంక అలా, ఎస్పీ వినీత్.జి శుక్రవారం క్షుణ్ణంగా పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ విధులు నిర్వహించే సిబ్బంది ఉదయం 6 గంటలకు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతుంది. ప్రతి నియోజకవర్గంలోనూ ఓట్లు లెక్కింపు 14 టేబుల్ ఏర్పాటు చేశారు. ఒక్కొక్క టేబుల్‌కు 14 పోలింగ్ స్టేషన్లో కేటాయించారు. వాటి పర్యవేక్షణకు 18 బృందాలను నియమించారు. ఒక్కో బృందంలో మైక్రో అబ్జ ర్వర్ ఒక కౌంటింగ్ సూపర్వైజర్ ఒక కౌంటింగ్ అసి స్టెంట్ను నియమించారు. ఓట్ల లెక్కింపును వీక్షిం చేందుకు కళాశాల ఆవరణలో ఎల్ఈడి టీవీని ఏర్పా టు చేశారు. పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావు పేట, భద్రాచలం, కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేశారు.

బందోబస్తు పై సూచనలు చేసిన ఎస్పీ వినీత్

ఓట్ల లెక్కింపు కేంద్ర వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు పై సిబ్బందికి ఎస్పీ డాక్టర్ వినీత్ తగిన సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడ ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన రాజకీయ పార్టీలు

పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పోలింగ్ కౌంటింగ్ కేంద్రాన్ని పలు రాజకీయ పార్టీలు సందర్శించారు ఓట్ల లెక్కింపు విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాటను పరిశీలించారు.



అనునిత్యం ప్రజల్లో ఉండేది

కమ్యూనిస్టులే

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

అధికారం ఉన్నా లేకపోయినా, గెలిచినా, ఓడిన, కమ్యూనిస్టులు ప్రజల మధ్యలో ఉంటారనడానికి నిదర్శనం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య అని చెప్పాలి. దుమ్ముగూడెం మండలానికి చెందిన గంగారం, కొత్తపల్లి, బండారుగూడెం, భద్రాచలం ప్రాంతాల వారు వివిధ అనారోగ్య సమస్యలతో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండగా, నిన్నటి వరకు ఎన్నికల హడావుడిలో ఉండి కూడా, ఉదయాన్నే భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్‌కి వచ్చి వారందరిని పరామర్శించి వారికి వైద్యం సక్రమంగా అందేలా డాక్టర్స్‌తో మాట్లాడారు పుల్లయ్య. డబ్బులు, మద్యం, పంచి గెలుస్తామా వోడుతామా అని ఏసీ రూముల్లో కూర్చుని లెక్కలు వేసుకుంటున్న నాయకులు భద్రాచలం నియోజకవర్గంలో అధికార ప్రతిపక్ష నాయకులు ఇటువంటి పరిస్థితుల్లో నిజాయితీగా ప్రజలకు ఆపదలో అండగా ఉంటూ రూపాయి డబ్బులు పంచకుండా ఎన్నికల్లో నిలబడ్డ వ్యక్తి మన అభ్యర్థి కారం పుల్లయ్య అని పలువురు కొనియాడుతున్నారు.

చివర్లో పెరిగిన పోలింగ్...ఫలితాలపై ప్రభావం

- ఓటర్లకు చివరి నిమిషం వరకు డబ్బులు ఎర
- రాత్రి 7 గంటలకు 78.66% నమోదు

నవతెలంగాణ-పాల్వంచ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజల్లో రాజకీయ చైతన్యం పెరిగినట్లు కనపడుతుంది ఓటింగ్ సమయం చివరి నిమిషంలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపారు. పోలింగ్ సాయంత్రం నాలుగు గంటలకు ముగుస్తుందని ఆలోపే ఓటర్లు తమ ఓటు హక్కును ఊహించుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంత చెప్పినా ఓటర్లు తాను చేయాల్సిందే చేశారు. పోలింగ్ ముగిసే సమయానికి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 66.40% ఓట్లు పోలైతే ఆ తర్వాత రాత్రి 7 గంటలకు 78.66% ఓటింగ్ నమోదయింది. అంటే 12.26% ఓటింగ్ పెరిగింది. దీంతో ఫలితాల అంచనా పై దీని ప్రభావం ఎక్కువగా చూపన ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఓటర్లకు నేతలు డబ్బులు ఎరచూపి ఆఖరి నిమిషం వరకు వస్తారు... ఇస్తారంట కార్యకర్తల ఓట్లను ఓటింగ్కు వెళ్లకుండా ఆపినట్లు తెలుస్తోంది. దీంతో సాయంత్రం మూడున్నర గంటల వరకు ఓటు వేసేందుకు ఆసక్తి చూపలేదని నగదు బదిలీ అయిన తర్వాతనే ఓటింగ్కు ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. దీంతో పోలింగ్ సమయం ముగిసిన తర్వాత 12.26% ఓటింగ్ నమోదు కావడం ఈ అంశాన్ని ధ్రువపరుస్తుంది. కొత్తగూడెం నియోజకవర్గంలోని మంచి కంటే నగర్ పాలకోట సుజాతనగర్ ఇందిరా కాలనీ మండల పరిధిలోని పార్థసారవారం పంచాయతీలోని బేతంపూడి కోయగూడెం సర్వారం గ్రామాల ఓటర్లు నగదు కోసం వేచి ఉండి ఆఖరి నిమిషంలో పోలింగ్ కేంద్రం దారి పట్టారు ఇదే పరిస్థితి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో నెలకొని ఉండడంతో పోలింగ్ తీవ్ర అధ్యయం చోటుచేసుకుని రాత్రి 9 గంటల వరకు సాగింది అధికారులు తీవ్ర టెన్షన్ నెలకుంది. రాత్రి 10:30 గంటలకు బాక్సులు స్ట్రాంగ్ రూముకు చేరుకోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. జిల్లాలో ఓటింగ్ పెరిగిన తీరును పరిశీలిస్తే సాయంత్రం 5 గంటలకు నమోదైన ఓటింగ్ శాతం 66.40 నమోదు కాగా నియోజకవర్గాల వారిగా చూస్తే ఐదు గంటల వరకు పినపాక 65.02%, ఇల్లందు 65.19%, కొత్తగూడెం 64.73% ,అశ్వరావుపేట 71.84%, భద్రాచలం 67.03%, ఏడు గంటల వరకు చూస్తే పినపాక 79.55%, ఇల్లందు 79.32 శాతం, కొత్తగూడెం 76.56%, అశ్వరావుపేట 8.13%, భద్రాచలం 78.36%, పెరిగిన శాతాన్ని చూస్తే పినపాక 13.46%, ఇల్లందు 14.13%, కొత్తగూడెం 11.83%, అశ్వరావుపేట 8.29% భద్రాచలం 11.63% పెరిగింది.

గూడెంలో కూనంనేని గెలుపు ఖాయం

- విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కొత్తగూడెం



కొత్తగూడెం నియోజక వర్గంలో కూనంనేని సాంబశివరావుగెలుపు తద్యమని జిల్లా కాంగ్రెస్ నాయకులు తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు చుంచుపల్లి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా సిపిఐ పార్టీకి కేటాయించడం జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అధిష్టానం మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ తమ పార్టీ అభ్యర్థిగా భావించి సిపిఐ పార్టీ అభ్యర్థి కూనంనేని సాంబశివ రావు విజయాన్ని కాంక్షించి గత కొన్ని రోజులుగా పొత్తుల ఉన్న పార్టీల సమన్వయంతో పనిచేసి సిపిఐ అభ్యర్థి విజయాన్ని సాధించే దిశగా పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, డాక్టర్ శంకర్ నాయక్, తోటదేవి ప్రసన్న, గిడ్ల పరంజ్యోతి రావు, రాజ్యలక్ష్మి, పౌలు, శివప్రసాద్, పెద్దబాబు, చిన్ని, సుందర్ లాల్ కోరి, బల ప్రసాద్ పాసి, పాల సత్యనారాయణ రెడ్డి, వనమ రాము, ఆయుబ్ ఖాన్, కనకరాజు, చంద్రశేఖర్‌రావు, నాయక్, లక్ష్మణ్ అగర్వాల్ పాల్గొన్నారు.

భద్రాచలంలో అంతు పట్టని ఓటర్ నాడి

- అభ్యర్థులలో పెరుగుతున్న ఉత్కంఠ
- ఫలితాలపై భారీగా బెట్టింగులు



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసినప్పటికీ గెలుపోటముల పై ఏ ఒక్కరిలో ఖచ్చితమైన విశ్వాసం కనిపించడం లేదు. గెలుపుపై ఎవరికి వారే మేకపోతు గంభీరాన్ని ప్రదర్శిస్తూ పైపైకి గెలుస్తామని చెబుతున్న లోలోపల మాత్రం ఓటర్ నాడీ అంతుపట్టక తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. భద్రాచల నియోజకవర్గ వ్యాప్తంగా 1.48 ఓటర్లు ఉండగా 78% పోలింగ్ నమోదయింది. పోలింగ్ సరైన పరిశీలిస్తే ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నియోజకవర్గ వ్యాప్తంగా అధికంగా కారు జోరు కొనసాగింది. మధ్యాహ్నం నుండి నాలుగు గంటల వరకు పోలింగ్ సరళి పూర్తిగా మారిపోయి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొన్నట్టుగా స్పష్టమవుతుంది. ప్రజా పోరాటాలనే నమ్ముకొని ఎన్నికల బరిలో దిగిన సీపీఐ(ఎం) పార్టీకి కూడా ఆశించిన స్థాయిలోనే ఓటర్లు జై కొట్టారని స్పష్టమవుతుంది. ప్రధానంగా వాజేడు, వెంకటాపురం మండలంలో గతం కంటే భిన్నంగా సీపీఐ(ఎం)కి ఓట్లు పెరిగే అవకాశం స్పష్టంగా కనబడుతుంది. మరోపక్క చర్ల, దుమ్ముగూడెం మండలాల సైతం సీపీఐ(ఎం) పార్టీకి గతం కంటే ఎక్కువ ఓట్లు వచ్చే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తుంది. భద్రాచలం పట్టణంలోని 41 పోలింగ్ స్టేషన్లో పరిధిలో కూడా ఎర్రజెండా పార్టీకి గౌరవప్రదమైన ఓటింగ్ నమోదైనట్టుగా ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తున్నారు. ప్రధానంగా ఈ ఎన్నికలలో డబ్బు ప్రభావం స్పష్టంగా కనబడుతుంది నియోజకవర్గ వ్యాప్తంగా అధికార బీఆర్ఎస్ పార్టీ విచ్చలవిడిగా ఓటర్లకు నోట్లు పంపిణీ చేయగా కాంగ్రెస్ పార్టీ కూడా అధికార పార్టీకి ఏమాత్రం తగ్గకుండా అదే స్థాయిలో డబ్బులు పంపిణీ చేపట్టింది. బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వ్యవహారశాలితో ద్వితీయ శ్రేణి నాయకత్వం కొంత అసంతృప్తి ప్రదర్శించినప్పటికీ ఓటర్లకు నోటును చేర్చే విషయంలో ఆ పార్టీ విజయం సాధించిందని చెప్పాలి. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచిందన్న ప్రచార నేపథ్యంలో ఖచ్చితంగా రాష్ట్రంలో అధికారంలోకి హస్తం పార్టీ వస్తుందని అంచనాలతో ఆ ప్రభావం భద్రాచలం నియోజకవర్గం పైను కూడా కొంతమేరకు పడిందని ఆ ప్రభావంతో కాంగ్రెస్ పార్టీకి భారీగా ఓట్లు పోలయ్యాయని ఆ పార్టీ నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమనప్పటికీ పోలింగ్ పూర్తయి 24 గంటలు గడిచినప్పటికీ గెలుపు పై ఏ ఒక్క పార్టీ ఖచ్చితమైన ధీమాతో ఉన్నట్టుగా కనిపించడం లేదు. అదే సందర్భంలో ఓటమిని కూడా అంగీకరించే పరిస్థితి లేదు.

భద్రాచలంలో బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావు గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య గెలిచిన రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఇక్కడ గెలిచిన అభ్యర్థి కూడా ఆ పార్టీలోనే చేరతారన్న ఊహగణాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఏదేమైనప్పటికీ రాజకీయ విశ్లేషకులకు కూడా అంతుపట్టని భద్రాచలం ఓటర్ ఎన్నికల్లో ఎవరికి పట్టం కట్టబోతున్నారో తెలియాలంటే మూడో తారీకు వరకు వేచి చూడాల్సిందే.

లైంగిక సంబంధాల వలన ఎయిడ్స్ వ్యాధి సోకుతుంది

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జెవిఎల్.శిరీష



నవతెలంగాణ-కొత్తగూడెం

లైంగిక సంబంధాల వలన ఎయిడ్స్ వ్యాధి సోకుతుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జెవిఎల్.శిరీష తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కొత్తగూడెం తెలంగాణ గురుకుల డిగ్రీ బాలికల కళాశాలలో సెక్యూర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జెవిఎల్.శిరీష మాట్లాడుతూ... ఎయిడ్స్ వ్యాధి కలుషితమైన సిరంజి సూదుల వలన, పరీక్షలు చేయకుండా రక్త మార్పిడి చేయట వలన, హెచ్ఐవి వ్యాధి సోకిన తల్లి గర్భం నుండి నుండి బిడ్డకు, సురక్షితము కానీ లైంగిక సంబంధాల వలన ఎయిడ్స్ వ్యాధి ఒకరి నుండి మరొకరికి సోకుతుందని చెప్పారు. ఈ వ్యాధి పట్ల అవగాహన కొరకు టోల్ నంబంర్ 1097 సంప్రదించాలిని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ కొత్తగూడెం డాక్టర్ సుకృత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ సత్యకుమార్, కో-ఆర్డినేటర్ రామకృష్ణ, సెక్యూర్ ఎన్జీవో రాజేంద్రప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రధాన ప్రిన్సిపాల్ రాజేశ్వరి, డిప్యూటీ డెమోలు ఎండి.ఫైజ్ మోహియిద్దీన్, నాగలక్ష్మి, ఐసిటిసి కౌన్సిలర్లు, ఔట్రీచ్ వర్కర్లు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ఖమ్మం
06
శనివారం | డిసెంబర్ 02, 2023 | www.navatelangana.com



తుమ్మలను కలిసిన మున్నూరుకాపు నాయకులు

నవతెలంగాణ-ఖమ్మం

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముంగించుకున్న సందర్భంగా ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావును శుక్రవారం మున్నూరుకాపు సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. తుమ్మలను కలిసిన వారిలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు, ఐఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు, సంఘం జిల్లా నాయకులు కొత్త సీతారాములు, సీనియర్ నాయకులు పొదిలా రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరి సోమనాథం, తాళ్లూరి హన్మంతరావు, సముద్రాల శ్రీనివాసరావు, సంపటి నరసింహారావు, గంగిశెట్టి శ్రీనివాసరావు, సముద్రాల సత్యం, చౌడపు నరసింహారావు, శీలంశెట్టి వేణు, సుదా నరసింహారావు, ప్రమోద్, మధు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) సానుభూతిపరుడు కోటయ్య మృతి

- ప్రముఖుల నివాళి

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని ముచ్చవరం గ్రామ పంచాయతీ శివారు విశ్వనాధపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సానుభూతిపరుడు కంభపాటి కోటయ్య (87) అనారోగ్య కారణాలతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. భార్య ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, మండల నాయకులు హనుమయ్య శుక్రవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి సీపీఐ(ఎం) జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాత భాస్కరరావు కోటయ్యతో ఉన్న సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ముచ్చవరం గ్రామంలో సీపీఐ(ఎం) నిర్మాణం కోసం విశేషమైన కృషి చేశారన్నారు.

నివాళులర్పించిన జెడ్పీటీసీ

విశ్వనాదపురం గ్రామానికి చెందిన కంభంపాటి కోటయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ గంగవరపు శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ సరాబు వెంకటేశ్వరరావు, పుసులూరు శ్రీనివాసరావు, మండేపూడి బసవయ్య, తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చా సానుభూతి తెలిపారు.

బాలభారతి విద్యార్థులకు రాష్ట్రస్థాయి ఎఫ్ఐ ర్యాంక్

నవతెలంగాణ-తల్లాడ





తల్లాడ బాల భారతి విద్యాలయ విద్యార్థులు టేబుల్ టెన్నిస్‌లో రాష్ట్రస్థాయిలో ఎఫ్ఐ ర్యాంకులు సాధించారు. కోటగిరి హితేష్ శ్రీరంగ 12వ ర్యాంకు, షేక్ సాహిల్ ఫజల్ 14వ ర్యాంకు సాధించారు. ర్యాంకు సాధించిన విద్యార్థులను కేఎస్ఎమ్ కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, కోచ్ సాంబమూర్తి, ప్రిన్సిపల్ తాళ్లూరు రామారావు, ఉపాధ్యాయులు అభినందించారు.



ఘనంగా లేళ్ళ వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జూలూరుపాడు

జూలూరుపాడు కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మెన్ లేళ్ళ వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని సాయిరాం తండాలో జరిపిన వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.

నాసా కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-మణుగూరు

మణుగూరు గుట్ట మల్లారం యందు శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం నాసా కిట్స్ పంపిణీ చేశారు. విద్యార్థులకు చదువుతోపాటు నాసా స్పేస్ సెటిల్మెంట్ కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థితో నిర్వర్తిస్తారు. విద్యార్థి దశ నుండి పిల్లలు రాబోయే కాలంలో నాసాలో ఇండ్లు ఎలా నిర్మించుకోవాలి జీవనం ఎలా కొనసాగించాలి, అన్నదానిపై పిల్లలతో ప్రాజెక్టులు చేయించి వాటిలో బెస్ట్ ప్రాజెక్టుని నాసా స్పేస్ సెటిల్మెంట్‌కి పంపుతారు. విద్యార్థులు చదువుతోపాటు అనేక కార్యక్రమాలలో ముందంజులో ఉండాలని శ్రీ చైతన్య యాజమాన్యం పిల్లలతో అనేక కార్యక్రమాలతో పాటు ఈ నాసా కార్యక్రమాన్ని కూడా ప్రతి ఏడాది చేపడుతుంది. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు మనం ఊహించని రీతిలో ఎంతో అద్భుతమైన ప్రాజెక్టులు తయారు చేస్తారని ప్రతి ఏడాది వారి ప్రాజెక్టులను చూసి ఎంతో ఆశ్చర్యం కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఎకాడమిక్ డీన్ నరేష్ సి బ్యాచ్ ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి, నాసా ఇన్చార్జ్ సింధు, శ్రీదేవి దామోదర్, అభిరామ్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మిరపలో వైరస్ తెగుళ్లు.. ఆందోళనలో రైతులు



- అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మిరప పంట ప్రస్తుతం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. వాతావరణ పరిస్థితుల్లో మార్పుల కారణంగా మిరప పంటను చీడపీడలు ఆసిస్తుండటంతో రైతులకు నిరాశ కలిగిస్తోంది. అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.మండలంలో తాడిచెర్ల, మల్లారం,పెద్దతూ%శీ%డ్ల,కిషన్ రావుపల్లి, అడ్వాలపల్లి, దుబ్బపేట, ఆన్‌సాన్‌పల్లి,నాచారం గ్రామాల్లో దాదాపు 6,560 ఎకరాల మిరప పంటలు వేసినట్లు సమాచారం. పిప్రోనిల్ 5 శాతం, ఎస్ సి 2 మిల్లి లీటర్లకు లీటర్ నీటికి లేదా డైపెన్ దయురాన్ 50 శాతం 15 గ్రాములను లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

లద్దే పురుగు నివారణకు...

నోవాల్యురన్ 0.75 మిల్లి లీటర్లను లీటర్ నీటికి లేదా స్పైనో సాడ్ 0.25 మిల్లి లిటర్లను లీటర్ నిటికీ లేదా ఇమామేక్టిన్ బెంజోయెట్ 0.5 గ్రాములను లీటర్ నీటికి లేదా క్లోరాంటనీలిప్రోల్ 0.3 మిల్లి లిటర్లను లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలని వ్యవసాయ అధికారులు చెప్పారు.

కింది ముడత నివారణకు...

నీటిలో కరిగే గంధకం 80శాతం, 3 గ్రాములను లీటర్ నీటికి లేదా స్పైరో మేసిపెన్ 0.8 మిల్లి లిటర్లను లీటర్ నీటికి లేదా ప్రాపర్ గైట్ 57శాతం, 2మిల్లి లిటర్లను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.



మాలోత్ రామదాసు నాయక్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి పీఠం వద్ద వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రామదాసు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైరా నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, గురుస్వాములు బాసాటి రామారావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, శ్రీరామనేని శ్రీనివాసరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న రైతు మృతి

చిట్యాల : పంట కోసం తెచ్చిన అప్పుల బాధ తాళలేక ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని ముచినిపర్తి గ్రా మంలో చోటుచేసుకుంది. ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... ముచినిపర్థి గ్రామానికి చెందిన కంచు రాజ్‌కుమార్ అనే రైతు గత సంవత్సరం మిరప పంట వేయగా చీడపురు గుల ప్రభావంతో పంట పూర్తిగా నష్టం వాటి ల్లింది. పంట కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక అప్పు ఎలా తీర్చాలని తీవ్ర మనస్థాపానికి గురై నవంబర్ 18న తప పంట చేనులో పురుగుల మందు సేవించగా గమనించిన స్థానికులు కు టుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హనుమకొండ మాక్స్ కేర్ హాస్పిటల్‌కు తరలించారు.

సీపీఐ(ఎం)తో అవగాహన పెట్టుకుంటే బాగుండేది

- పొరపాటు నిర్ణయం కాంగ్రెస్ కార్యకర్తల మనోగతం

నవతెలంగాణ - భువనగిరి

మునుగోడు ఎన్నికల మాదిరిగా సీపీఐ(ఎం)తో అవగాహన పెట్టుకుంటే బాగుండేదని ఇంత టెన్షన్ ఉండేది కాదని బీఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలు, చివరి వరకు కాంగ్రెస్‌తో కలుస్తామన్న రెండు సీట్ల కోసం మా ఊపిరి పోయేంత టెన్షన్ తెచ్చుకున్నామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ద్వితీయ శ్రేణి నాయకులు తలలు పట్టుకుంటున్నారు. అధిష్టానాలు సీపీఐ(ఎం) పట్ల తక్కువ అంచనా వేశాయని అదే ప్రస్తుతం తమకు ముప్పుగా మారాయని ఇరు పార్టీల నాయకులు పేర్కొంటున్నారు. పలు నియోజకవర్గాలలో నువ్వా నేనా అన్న చందంగా పోటీ ఉండడంతో గురు ,శుక్రవారాల్లో తీవ్రంగా ఆలోచనలు చేశారు. ఒక చిన్న ఆలోచన మా జీవితాలను మార్చేటట్లు ఉందని వాపోతున్నారు కమ్యూనిస్టులతో అవగాహన కుదురుచుకుంటే పటిష్టమైన క్యాడర్ ఓటర్లు నేరుగా కలిసే వాడని ఎక్కడెక్కడ ఇబ్బందులు ఉన్నాయో అసంతృప్తి వాదులు ఉన్నారో వాళ్లను వారు గుర్తించే వారిని పేర్కొన్నారు.అసంతృప్తి వాదులను ఇబ్బందులను గుర్తిస్తే వాటిని ఏదో ఒక రూపంలో పరిష్కరించుకునేవాళ్ళమని అభ్యర్థులు తెలిపారు. సిపిఎం గొంతెమ్మ కోరికలు కోరలేదని రెండు నియోజకవర్గం వదులుకుంటే సుమారు 40 నియోజకవర్గాల్లో వాళ్లకు ఉన్న రెండు నుంచి 10శాతం ఓట్లు ఉపయోగపడేవని తెలుపుతున్నారు. వారు బలంగా ఉన్న ఉమ్మడి జిల్లాల్లో ఖమ్మం, నలగొండ, వరంగల్ జిల్లాలలో గెలుపు ఓటమి శాసించే వారిని పేర్కొంటున్నారు . వారి అనుబంధ సంఘాలు సంఘటిత ,అసంఘటిత కార్మిక, వ్యవసాయ, రైతు సంఘాలు, బలంగా ఉన్నాయని ఆ సానుభూతిపరులను మన వైపు తీసుకునే అవకాశాలు మెండుగా ఉండేవని పేర్కొన్నారు.

ఓటర్లకు ధన్యవాదాలు

నవతెలంగాణ-చంద్రుగొండ



ఎన్నికల్లో సీపీఐ(ఎం)ని ఆదరించిన చంద్రుగొండ మండల ప్రజానీకానికి, ఓట్లు వేసిన అన్న, తమ్ముళ్లు, అక్కా చెల్లెల్లు, నిరుద్యోగులు, వృత్తిదారులు, కార్మికులు రైతులు అందరికీ సీపీఐ(ఎం) మండల కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మండల కమిటీ నాయకులు మాట్లాడారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకరు ఎక్కువ తక్కువ కాకుండా ప్రజలను ప్రలోభ పెట్టి మద్యం, డబ్బు, అవకాశవాద జంపింగ్ రాజకీయాలతో ఒక స్పష్టమైన ప్రజా సమస్యలను ముందుకు రానీయకుండా (విద్య, వైద్యం) ప్రభుత్వ రంగంలో ఉంచాలని చర్చ చేయకుండా, ఓట్లు అంటే సిల్లీ గా ఓటర్లను కొనడం జరిగిన ఆదరించడం సంతోషంగా ఉందన్నారు. ఏ పార్టీలు గెలిచిన ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఐలూరు రామిరెడ్డి, మండల కమిటీ సభ్యులు విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రాయి రాజా, పెద్దిని వేణు, చల్లపల్లి రాజా తదితరులు పాల్గొన్నారు.


మందు, విందు, డబ్బులు తిరస్కరించి ఓట్లు వేసిన వారికి విప్లవ అభివందనాలు

న్యూ డెమోక్రసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాదినేని, మధు

నవతెలంగాణ-ఇల్లందు



అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు, పార్టీ శ్రేణులు, ఉత్సాహం, తేజంతో భాగస్వాములై డబ్బు, మందు, విందు తిరస్కరించి ఓటు చేసిన వారికి విప్లవాభివందనాలు తెలుపుతున్నట్లు న్యూడెమోక్రసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధులు పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల ముందు నుంచి ఇప్పటివరకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మేము గెలుస్తామంటే మేము గెలుస్తామని ఊదరగొడుతున్నారని, హంగ్ వస్తే బాగుండని బిజెపి చూస్తోందన్నారు. ఏ ప్రభుత్వం ఏర్పడినా, స్థానిక ఎమ్మెల్యే హామీలు నెరవేర్చాలని ఎలా పార్టీ ఆధ్వర్యంలో చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో న్యూడెమోక్రసీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ, డివిజన్ కార్యదర్శి తుప్పాకుల నాగేశ్వరరావు, రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



బైక్‌పై నుండి పడి వ్యక్తికి గాయాలు

పరామర్శించిన కాంగ్రెస్ అభ్యర్థి పాయం

నవతెలంగాణ-పినపాక

పినపాక మండలం ఈ.బయ్యారం గ్రామంలో కుక్కలు అడ్డు రావడంతో బైక్ ప్రమాదం జరిగిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పినపాక మండలం ఈ.బయ్యారం గ్రామంలో వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళుతున్న రైతు గంద్రాతి ప్రవీణ్‌కు అడ్డంగా కుక్కలు రావడంతో ద్విచక్ర వాహనంపై నుండి కింద పడడంతో కాలుకు, చేతికి గాయాలు అయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కాలుకు గాయాలు కావడంతో వైద్యులు చికిత్స అందించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆయనను పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఉడుముల లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం

- **డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ కొత్వాల**

నవతెలంగాణ-పాల్వంచ



తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ వైస్ చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ...నవంబర్ 30వ తేదీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనున్నట్లు ఎగ్జిట్ పోల్స్ చెపుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హవా నడుస్తుంది. పీసీసీ కమిటీ కో-కన్వీనర్, మాజీ ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి చెప్పినట్లు ఉభయ ఖమ్మం జిల్లాల్లో పదికి పది స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించనున్నారని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయం సాధించడం ఖాయం. పాల్వంచ పట్టణ, మండలాల్లో కాంగ్రెస్ మిత్రపక్షాల ప్రభంజనం సాగింది. పోలింగ్ స్టేషన్ల వద్ద ఎవ్వరిని పలకరించిన ఓటర్లు జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్ అన్నారు కూనంనేని విజయానికి నియోజకవర్గంలో ప్రచారానికి వచ్చిన పిసిసి ప్రచార కమిటీ కో-కన్వీనర్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, రేణుక చౌదరికి కృతజ్ఞతలు. తెలిపారు. కాంగ్రెస్, మిత్రపక్షాల అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గారికి ఓటు వేసిన ఓటరు మహాశయులకు కృతజ్ఞతలు, ఎన్నికల ప్రచారంలో కష్టపడి పని చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, ఎర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, బద్ది కిషోర్, బాలినేని నాగేశ్వరావు, నంద నాయక్, భట్టు మురళి, కట్టా సోమయ్య, మధులి, తదితరులు పాల్గొన్నారు.

నా పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- **కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక**

నవతెలంగాణ-పినపాక



గిరిజన మహిళ అని చూడకుండా బీఆర్ఎస్ నాయకులు తనపైన దాడి చేశారని కాంగ్రెస్ కార్యకర్త కొమరం ప్రియాంక ఆరోపించారు. శుక్రవారం పినపాక మండలం ఈ.బయ్యారం క్రాస్‌రోడ్‌లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గిరిజన ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న రేగా సైతం ఈ.బయ్యారం పోలింగ్ కేంద్రం వద్ద జరిగిన దాడికి మద్దతు తెలిపారని, తమపై చెప్పులు తీసి చూపించడంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గిరిజనులపై జరుగుతున్న ఈ దాడులు అన్యాయమని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన రేగాను కాంగ్రెస్ పార్టీలో గెలిచి బీఆర్ఎస్ పార్టీలోకి ఎందుకు మారావ్ అని ప్రశ్నించడం తప్పు ఎలా అవుతుందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎంతో కష్టపడి ఆయన్ని గెలిపించామన్నారు. గెలిపించిన వారికి ప్రశ్నించే అర్హత ఉండదా అని ప్రశ్నించారు. ప్రశ్నించానని కోపంతో అగ్రకుల బీఆర్ఎస్ నాయకులు తనపై దాడి చేశారని, ఇష్టారీతిగా దూషించారని, చంపుతా అని బెదిరించారని ఆమె ఆరోపించారు. తనపై దాడి చేసిన దృశ్యాలు పూర్తిగా తన వద్ద ఉన్నాయన్నారు. తనను చంపి రేగాకు గిఫ్ట్‌గా ఇస్తానని ఒక నాయకుడు బెదిరిస్తున్నారన్నారు. తనకు ఏమైనా జరిగితే రేగా కాంతారావు, బీఆర్ఎస్ నాయకులు బాధ్యత వహించాలన్నారు. ఈ ఘటనపై ఈ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం మాట్లాడుతూ గిరిజన మహిళలపై దాడులు చేయడం అన్యాయకరమైన విషయమని మండిపడ్డారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ఓటమి భయం పట్టుకున్న బీఆర్ఎస్ నాయకులు గిరిజన మహిళలపై దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఖండించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మహిళా నాయకులు, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ లేని సమాజాన్ని నిర్మించాలి

నవతెలంగాణ-ఇల్లందు

ఎయిడ్స్ లేని సమాజాన్ని నిర్మించడమే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని ప్రభుత్వ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిలివేరి ఉమాశంకర్ అన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్ అధ్యక్షతన శుక్రవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిలివేరి ఉమాశంకర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నో వ్యాధులకు మందులొచ్చినా ఎయిడ్స్ వ్యాధికి మాత్రం ఇంకా మందు రాలేదన్నారు. మందు కోసం దాదాపు 35 ఏళ్లుగా లోతైన పరిశోధనలు జరుగుతున్నారు. ఎయిడ్స్ వచ్చిన వారిని చూసి దూరంగా పారిపోవద్దని కౌగిలింత, ముద్దులు, షేక్ హ్యాండ్ ఇవ్వడం, తాకడం వల్ల హెచ్ఐవీ వ్యాపించదు. గాలి, నీరు, దోమకాటు వల్ల హెచ్ఐవీ వచ్చే అవకాశం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో విలియం ప్రసాద్, అధ్యాపకులు జివాజి జగన్, వేణుగోపాల్ వెంకటరమణ రజిని, కావ్య, అధ్యాపకేతర సిబ్బంది భూపాల్ సత్యనారాయణ, మంజుల సత్యవతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రుగొండ

దుమ్ముగూడె : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలోని ములకపాడు గ్రామం నుండి లక్ష్మీ నగరం వరకు ఎయిడ్స్ పై అవగహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి పుల్లారెడ్డి, సూపర్ వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రుగొండ : హెచ్ఐవి నివారణ మనందరి బాధ్యతని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు తనూజ, వెంకట ప్రకాష్, ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది చంద్రకళ, కిరణ్, ఇమామ్, సక్కుబాయి పద్మా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

11, 12న ఉరుసు 21న మహోత్సవాలు

పోస్టర్ ఆవిష్కరించిన నిర్వాహక కమిటీ

నవతెలంగాణ-ఇల్లందు

ఈనెల 11, 12న ఉరుసు 21వ మహోత్సవాలు జరగనున్నట్లు నిర్వాహక కమిటీ పేర్కొన్నది. మండల పరిధిలోని సత్యనారాయణపురం హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గా షరీఫ్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 11న సాయంత్రం 5 గంటలకు చాదర్, 6 గంటలకు సందల్, 12న ఉదయం 8 గంటలకు నెంబర్ రెండో బస్తి నుండి జూలూస్ దర్గా షరీఫ్‌కు బయలుదేరుతుందని తెలిపారు. 12 గంటలకు దావతే హజరత్, ఆరు గంటలకు సలామీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అందరికీ ధన్యవాదాలు : హరిప్రియ

నవతెలంగాణ-ఇల్లందు



గత రెండు నెలలుగా అసెంబ్లీ ఎన్నికలలో విజయం కోసం అహర్నిశలు, శ్రమించి పని చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థిని హరిప్రియ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విస్తృత ప్రచారాలలో వెన్నంటి ఉండి ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు ఎంతో శ్రమించారని తెలిపారు. వారిశ్రమ వృధా కాదని, విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు.

సీఐ కరుణాకర్‌కు సన్మానం

నవతెలంగాణ-ఇల్లందు

ఈనెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చత్తీస్‌ఘడ్ నుంచి ఎలక్షన్ బందోబస్తు కోసం ఇల్లందులో విధులు నిర్వహించారు. డిఎస్పి ఎస్‌వి.రమణమూర్తి, సిఐ కరుణాకర్లు వారికి ఎటువంటి అసౌకర్యం కలవకుండా, భోజన వసతి, అతిథి గృహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఛత్తీస్‌ఘడ్ పోలీస్‌లు ఇల్లందు సిఐ టి.కరుణాకర్‌ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ నాగేశ్వరరావు, రవి, హరీష్‌లు పాల్గొన్నారు.





వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- సత్తుపల్లిలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే
- 10 నుంచి15వేల మెజార్టీతో గెలుస్తున్నా
- సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

నవతెలంగాణ-సత్తుపల్లి

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని, సత్తుపల్లిలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని, డాక్టర్ మట్టా దంపతుల విజయం కోసం నియోజకవర్గ ప్రజలంతా ఎదురు చూస్తున్నారని సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం రాగమయి తన క్యాంపు కార్యాలయంలో భర్త దయానంద్ విజయకుమార్‌తో కలిసి విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ శ్రేణులకు తోడుగా సీపీఐ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అలుపెరగక ప్రచారం నిర్వహించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తున్నందుకు ఈ సందర్భంగా రాగమయి వారికి కృతజ్ఞతలు తెలిపారు. అధికార పార్టీ బీఆర్ఎస్ ఎన్ని కుతంత్రాలు, కుట్రలు, బెదిరింపులకు పాల్పడినా 10 నుంచి 15వేల మెజారిటీతో గెలుస్తున్నానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు, ప్రజలకు మధ్య జరిగిన ఎన్నికలని ఆమె అభివర్ణించారు. సత్తుపల్లే గాక ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10/10 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవనున్నట్లు రాగమయి దయానంద్ తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ పథకాలు అర్హులైన అందరికి అందిస్తామని రాగమయి అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకరరావు, చల్లగుండ్ల నరసింహారావు, వెల్డి జగన్మోహనరావు, ఉడతనేని అప్పారావు, నారాయణవరపు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మెన్ తోట సుజలరాణి, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, మందపాటి పద్మజ్యోతి, ఎస్కే నాగుల్‌మీరా, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, రేజర్ల సర్పంచ్ జక్కుల ప్రభాకర్ పాల్గొన్నారు.

ఓటు వేసి వచ్చి వృద్ధుడు మృతి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మండల పరిధిలోని గోళ్లపాడు గ్రామానికి చెందిన ఏనుగు సీతారామిరెడ్డి(75) గురువారం ఓటు వేసి ఇంటికి వచ్చి మృతి చెందాడు. సీతారామిరెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మృతునికి భార్య అరుణ, కుమారుడు ఉన్నారు. కుమారుడు ప్రస్తుతం అమెరికాలో ఉన్నాడు. కుమారుడు శనివారం వచ్చే అవకాశం ఉందని మృతుని బంధువులు పేర్కొన్నారు.



స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రతా

సీపీ విష్ణు ఎస్.వారియర్


నవతెలంగాణ - ఖమ్మంరూరల్

కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 144 సెక్షన్‌తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు సీపీ విష్ణు ఎస్.వారియర్ తెలిపారు. ఎన్నికల అనంతరం మండల పరిధిలో పొన్నెకల్లులోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లల్లో ఈవీఎంలను భద్రపరిచారు. ఈనెల 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనుండగా కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లను శుక్రవారం పర్యవేక్షించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. మూడంచెల వ్యవస్థలో మొదటి అంచెలో కేంద్ర బలగాలు, రెండో స్థాయిలో సాయుధ సిబ్బంది, మూడో స్థాయిలో సివిల్ పోలీసులు భద్రతా విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. అగ్ని ప్రమాదానికి అవకాశం లేకుండా అగ్నిమాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అడిషనల్ డీసీపీ, ఏసీపీల పర్యవేక్షణలో పోలీసులు, ఆర్మ్ రిజర్వ్, కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పహారా కాస్తున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఖచ్చితమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, ఏసీపీలు హరికృష్ణ, బస్వారెడ్డి, ప్రసన్నకుమార్, రహెమాన్, రామానుజం, రవికుమార్, సాంబరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

నేడు బుగ్గవీటి క్యాన్సర్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం

వినికిడి లోపం ఉన్న పిల్లలకు ఉచిత వైద్యం : డాక్టర్ గ్రీష్మ

నవతెలంగాణ-ఖమ్మం



నగరంలోని బుగ్గవీటి క్యాన్సర్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం, వినికిడి లోపం ఉన్న పిల్లలకు ఉచిత వైద్యం అందిస్తున్నామని డాక్టర్ పి. గ్రీష్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలో 5 సంవత్సరాలుగా మూడు జిల్లా ప్రజానీకానికి చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన అన్ని రకముల వ్యాధులకు చక్కని వైద్యాన్ని అందిస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్న మా బుగ్గవీటి చెవి, ముక్కు, గొంతు హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ బుగ్గవీటి నరసింహారావు డిసెంబర్ 2న తుదిశ్వాస విడవడం బాధాకరమైన విషయం.. వారి ఆశయాలకు అనుగుణంగా హాస్పిటల్ను నడిపిస్తూ.. వారి సారథ్యంలో వైద్య సేవలు అందించిన సీనియర్ చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ జి.హరిప్రసాద్ ప్రతి రోజు మా బుగ్గవీటి హాస్పిటల్లో అదే స్థాయిలో వైద్య సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ప్రతీ నెలా మొదటి, మూడవ గురువారంలో డాక్టర్ బుగ్గవీటి నరసింహారావు కుమారుడు డాక్టర్ బుగ్గవీటి రాహుల ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులతో వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. డాక్టర్ బుగ్గవీటి నరసింహారావు కోడలు డాక్టర్ పి.గ్రీష్మ 5 సంవత్సరాల లోపు వయస్సు గల మాటలు రాని వినికిడి లోపం ఉన్న పిల్లలకు ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు.

హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు అందరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

నవతెలంగాణ-ఖమ్మం



హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు అందరూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. శుక్రవారం ఖమ్మంలోని ప్రపంచ ఎయిడ్స్ దినం పురస్కరించుకొని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు అందరూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆత్మస్థైర్యంతో అన్నీ రంగాలలో రాణించాలని తెలిపారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎఆర్టీ మందులు తప్పక వాడాలని, ప్రతి రోజు వ్యాయాయం చేస్తూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎల్. ప్రవీణ మాట్లాడుతూ యువత హెచ్ఐవి గురించి తెలుసుకొని హెచ్ఐవి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకొని తమ హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని, ప్రజలందరూ భాగస్వాములై అవగాహన కల్పించాలని కోరారు. ఒక్క వైద్య విభాగం ద్వారానే హెచ్ఐవి నిర్మూలన సాధ్యం కాదని, జిల్లాలో అన్ని డిపార్ట్మెంట్స్ కూడా తమ వంతు బాధ్యతగా హెచ్ఐవిపై ప్రజలకు అవగాహన కలిపించాలని కోరారు. ముఖ్యంగా యువత హెచ్ఐవిపై పూర్తి అవగాహనా కలిగి ఉంటేనే హెచ్ఐవి నిర్మూలన సాధ్యమని తెలిపారు. డిసి హెచ్ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మందులు క్రమం తప్పకుండా ఎఆర్టీ సిబ్బందిచే సలహాలను తీసుకోవాలని, వారి జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలిపారు. ఆర్ఎంఒ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ హెచ్ఐవితో జీవిస్తున్న ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా మందులు వాడాలని, సరైన సమయంలో ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే సరైన సమయంలో సిబ్బందితో కలిసి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిపిసియు సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఎపిపిపి ఫ్లస్ సిబ్బంది, ఐసిటిసి, ఎఆర్టీ, సిబ్బంది జాగృతి, జనవాణి, లింక్ వర్కర్స్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జంతువుల వేటకు పెట్టిన విద్యుత్ వైర్లు తాకి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కారేపల్లి



అడవి జంతువులకు పెట్టిన విద్యుత్ వైర్లు తాకి విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాజుమల్లాయి గూడెంకు చెందిన దోమందుల సుధాకర్(43) గురువారం ఇంటి నుండి బయటకు వెళ్ళాడు. రాత్రైనా ఇంటికి రాలేదు. శనివారం కూడా ఇంటికిరాక పోవటంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినా జాడ కనిపించలేదు. బాజుమల్లాయిగూడెం సమీపంలోని జమాయిల్ తోటలో అడవి జంతువుల వేటకు పెట్టిన విద్యుత్ వైర్లు తాకి పడి ఉన్న సుధాకర్‌ను అప్రాంత రైతులు గమనించి కుటుంబ సభ్యులకు తెలిపారు. వారు వచ్చి చూడగా అప్పటికే మృతి చెందాడు. చీమలపాడు, బాజుమల్లాయిగూడెం, పాటిమీదిగుంపు, రేలకాయలపల్లి ప్రాంతంలో విద్యుత్ వైర్లతో అడవీ జంతువుల వేట సాగిస్తుంటారు. ఈక్రమంలో సుధాకర్ మృతి చెందటంపై కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు సంఘటన స్థలానికి చేరుకోని విచారణ చేపట్టారు. సుధాకర్‌తో పాటు మరి కొందరు ఆప్రాంతానికి వెళ్ళారని వారు అక్కడకు ఎందుకు వెళ్లారనే దానిపై విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ

నవతెలంగాణ-కారేపల్లి



అవగాహనతోనే ఎయిడ్స్ మహమ్మరిని నియంత్రించగలమని మండల వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్ అన్నారు. శుక్రవారం ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా కారేపల్లి పీహెచ్‌సీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ రక్షణ లేకుండా ఇతరులతో సెక్స్‌లో పాల్గొనటం, రక్తమార్పిడి, వాడేసిన సిరంజీలను మరోసారి వినియోగించటం, తల్లినుండి బిడ్డకు ఎయిడ్స్ సంక్రమిస్తుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల ఇసడింపు వద్దన్నారు. పౌష్టికాహారం తీసుకోవటం, వ్యాధినిరోధకశక్తి పెంచుకోవటం ద్వారా జీవిత కాలాన్ని పెంచవచ్చన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకోవాలనే ఉద్దేశంతో వారి పెన్షన్ ఇస్తుందన్నారు. ఎయిడ్స్ చికిత్స లేదని నియంత్రణే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రేష్ఠ, డాక్టర్ సౌఫల్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.